కన్నీటి శిథిలాలు

-అరణి

పడవలో అవతలి గట్టుకు చేరానో లేదో, నన్ను గుర్తించి, ఫలానా అని నిర్ధారించుకున్నట్టున్నాడు అక్కడి వ్యక్తి.

"దండాలు బాబూ" అని ఎదురు వచ్చాడు.

"తమరు బేంక్ ఆఫీసరుగారు కదండీ" అడిగాడు. అవునన్నాను. రెండు చేతుల్తోనూ మూడు సూట్‌కేసులు మోయలేని నా అవస్థను గమనించినట్టున్నాడు.

"ఈటి పని నేను చూసుకుంటాను! మీ రెళ్ళి రిక్షా ఎక్కండి" అన్నాడు. రిక్షాలో సూట్ కేసులుంచి–

"నాయుడుగారి మేడకేకదా!" అడిగాడు. అవునని తలూపాను. రిక్షా దూసుకు పోయింది

కొత్తగా మా బ్యాంక్ శాఖను నెలకొల్పడంతో ఆఫీసరుగా ప్రమోటయి, నా రాక ఇక్కడికి తప్పనిసరయింది. సమీప గ్రామంలోనే ఫోటో స్టూడియో పెట్టుకుని ప్రసాద్ ఉంటున్నాడు. వారం రోజులు ముందుగా నేనొస్తున్నట్టు వాడికి ఉత్తరం రాశాను. అయినా ఫలితం లేదు. వాడి దర్శనం కాలేదు. ఇంతకీ నా ఉత్తరం వాడికి అందిందో లేదో!

పచ్చ పచ్చని పొలాలు, కొబ్బరి తోటలు, రెండు టూరింగ్ టాకీసులు, అడుగడుగునా దేవాలయాలూ... ఊరంతా బాగుందనిపించింది.

"చెప్పడం మరచిపోయాను! ప్రసాద్‌బాబుగారికేదో పెళ్ళి తగిలిందట! ఫోటోలు తీయడానికి ఆయనక్కడికెళ్ళి, మీ వివరాలు చెప్పి నన్నిక్కడికి పంపారు. సాయంత్రం వచ్చి మిమ్మల్ని కలుస్తానన్నాడు." బురద బురదగా ఉన్న రోడ్డుమీద బలంగా రిక్షాను లాగుతూ చెప్పాడతను

నాయుడుగారి మేడ దగ్గర కొచ్చాం. రిక్షా దిగి, వళ్ళు విరుచుకుని తేరిపార చూశాను. నాయుడుగారి మేడ రాజ భవనంలా ఉంది. తోట మధ్యలో ఉంది పురాతన కట్టడమయినా దృఢంగా ఉంది. కొత్తగా వెల్ల వేశారేమో చలువరాతి సౌధంలా మెరుస్తోంది. గ్రౌండ్ ఫ్లోర్ గదుల్లో ఎవరెవరో ఉన్నారు. ఫస్ట్ ఫ్లోర్వంతా బ్యాంకికి కేటాయించారు. సెకెండ్ ఫ్లోర్‌కి నడిచాను. ఒకేఒక పెద్ద గది ఉందక్కడ. అందులోనే నా నివాసం!

పరుగు పరుగున నౌకరొచ్చాడు. గది తాళం తీసి, సూట్‌కేసులు లోపలుంచాడు. రిక్షావాలాకి డబ్బులివ్వనుంటుండగా–

"పద్దుబాబూ! ప్రసాద్‌బాబుగారంతా చూసుకున్నారు" అని వెళ్ళిపోయాడు. నవ్వుకుని గదిలోనికి నడిచాను. నేలంతా దుమ్ముకొట్టుకుపోయుంది. గోడల్ని పరికించి చూశాను. ఎదురుగా గోడపై నిలువెత్తు చిత్రపటం ఉంది. అందమయిన యువతి చిత్రం! అర్ధ నగ్నంగా ఉంది. శిరోజాలను విశృంఖలంగా ముందుకి గుండెలమీద పడవేసి, రాతిపై యాటవాల్చుగా కూర్చునుందా యువతి. మోకాల్పై ఒకదానిపైనొకటిగా చేతుల్నుంచింది. ఆ భంగిమ చూడ ముచ్చటనిపించింది అర చేతి వెడల్పునున్న లతలూ, చిలుకలూ గల ఫ్రేములో, ఆ తైల వర్ణ చిత్రంలో జీవం ఉట్టిపడుతోంది అయితే శుభ్రపరిచే నాథులు లేకపోవడంతో షష్టి కొట్టుకు పోయుందది. బూజు పట్టి ఉంది దృష్టిని మరల్చుకోవడం కష్టసాధ్యమయింది.

బాత్‌రూంలోనికి నడిచాను. ఆసరికే రెండు బకెట్లతో నీళ్ళుంచి వెళ్ళాడు నౌకరు టైం చూస్తే పదవుతోంది. మరో అరగంటలో ఆఫీసుకి సిద్ధం కావాలనుకుని, ఆ ప్రయత్నాల్లో పడ్డాను. ఆదరాబాదరాగా బయల్దేరడంతో ఏ సూట్‌కేసులో ఏమేముంచిందీ తెలియక, అన్నీ తెరచి కావాల్సిన వాటికోసం అంతా చిందర వందర చేశాను. స్నానం అయిందనిపించి, ఎలా ఉన్న వాటిని అలానే ఉంచి, గదికి తాళం వేసి ఆఫీసుకి బయల్దేరాను. సాయంత్రం వరకు తనకి అంతూ పొంతూ లేకుండా పోయింది. ఏడు గంటలకి ఊపిరి పీల్చుకున్నాను. ప్రసాద్ గాడింకా రాలేదేమిటా? అనుకుంటూ, గదికి చేరాను. తాళం తీసి, లైటు వేసి చూద్దునో! గదెంతో శుభ్రంగా ఉంది సూట్‌కేసులు ఓ మూలగా ఒద్దికగా అమరి ఉన్నాయి టేబుల్‌మీద పుస్తకాలు పోర్టబుల్ టైప్ మిషన్ సర్ది ఉన్నాయి మంచమ్మీద ఇస్త్రీ చేసిన దుప్పటి పరచి ఉంది బీరువా తెరచి చూశాను. హేంగర్లకు వేలాడుతూ బట్టలు కన్పించాయి చిత్రమనిపించింది అగరొత్తులు వెలిగించినట్టున్నారు. గదంతా వాటి ధూమంతోను, వాసనతోనూ నిండి ఉంది తాళం నౌకరుకి ఇవ్వనేలేదుకదా! ఇదెలా సంబవమని కాసేపు ఆలోచించాను. వాడి దగ్గర డూప్లికేట్ కీ ఉండి ఉంటుంది చాలా శ్రమ తీసుకున్నాడనుకున్నాను వచ్చి, బాల్కనీలో నిలిచాను. అప్పుడొచ్చాడు ప్రసాద్

దెయ్యాల కథల పోటీలో సాధారణ ప్రచురణకి ఎంపికైన కథ

"సారీరా" అన్నాడు

"ముచ్చటకో ఫోటోను పెళ్ళివారు తీయాలన్నారు. ఒప్పుకున్నాక తప్పుతుందా! అన్ని ముచ్చట్లూ అయ్యేసరికి ఈ వేళయింది" అన్నాడు ఇద్దరమూ గదిలోనికి నడిచాం మంచమ్మీద కూర్చున్నాం

"అదృష్టవంతుడివి గురూ! గొప్ప ఉద్యోగాన్ని

కొట్టేశావు! ఈ ఖర్చంతా బ్యాంక్ వాళ్ళదేనా". అడిగాడు ప్రసాద్.

"కామన్ ఖర్చంతా వాళ్ళే సమకూరుస్తారు?" అన్నాను వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు ప్రసాద్ కాళ్ళని టీపాయ్ మీద ఉంచి, విలాసంగా వొరిగాడు

"పెళ్ళెప్పుడు చేసుకుంటున్నావు" అడిగాడు

"ఇంకో రెండు మూడేళ్ళు ఆగాలి" అన్నాను

"కారణం"

"సిటీ బ్రాంచ్‌కి ట్రాన్స్‌ఫర్ అయ్యేవరకూ పెళ్ళి చేసుకోకూడదనుకుంటున్నాను" అన్నాను

"అంటే, ఇక్కడి ఊళ్ళో ఉండటం నీ కిష్టం లేదా? ప్రశ్నించాడు

"ఇక్కడ పుట్టి పెరిగావు కాబట్టి నీకీ చుట్టుప్రక్కల ప్రాంతాలంటే ఇష్టం ఉండొచ్చు! నాకెలా ఉంటుంది? బస్తీ బతుక్కి అలవాటయిన వాణ్ణి" అన్నాను

సంభాషణలా సాగిసాగి కలిసి చదువుకున్న కాలేజీ సంగతుల దగ్గర, కలసి ప్రేమించిన రెండు జెళ్ళ సీత దగ్గర, నశ్యాన్ని పీల్చే అలవాటున్న సీత తండ్రి మాటల ప్రమాదం దగ్గర మలుపులు తిరిగి తిరిగి మళ్ళీ మొదటికొచ్చింది

"ఇక్కడికి వస్తున్నావని తెలిసి, జీవితాంతం తోడుంటావనుకున్నాను గురూ" అన్నాడు ప్రసాద్. కొద్దిగా డీలా చెందాడు

తొమ్మిది కావస్తోంటే, 'వెళ్ళొస్తా'నని లేచి నిల్చుని స్థాణువయిపోయాడు గోడమీది తైల వర్ణ చిత్రం చూస్తూ చేష్టలుడిగాడు.

"ఏమిటా వెర్రి చూపులు" అని మనిషిని కుదిపేవరకూ ఈ లోకం లోనికి రాలేక పోయాడు ప్రసాద్

"గొప్ప పెయింటింగ్ గురూ! ఇదీ మీ ఆఫీసువాళ్ళదేనా?" అడిగాడు

"కాదు" అన్నాను

"చూస్తుంటే తెలియడంలే! ఏనాటిదో ఇది! ఇంటివాళ్ళదే అయ్యుంటుంది" అన్నాను.

"ఒక్క స్నాప్ తీసుకుంటా గురూ" ప్రాధేయ పడ్డాడు.

"తీసుకో" అన్నాను ఒక్క స్నాప్ అని చెప్పి ఫ్లాష్ నుపయోగించి ఆరేడు ఎక్స్‌పోజ్ చేశాడు ప్రసాద్.

"కంఠాభరణాన్నొకదాన్ని చిత్రీకరిస్తే ఇంకా బాగుండేది! మెడమీద ఏమీ లేకపోవడంతో బొమ్మ బోసిపోయినట్టుగా లేదూ" అడిగాడు.

"తడి గుడ్డతో శుభ్రం చేయించు! గది కిదే అలంకారంగా ఉంటుంది" అని సలహా పారేశాడు. భోజనానికి తనతో పాటు, వాళ్ళ గ్రామం రమ్మన్నాడు కుదరదని ప్రసాద్‌ని ఒప్పించేసరికి తాతలు దిగివచ్చారు.

"ఇక్కడుండేవాణ్ణేగా! తరచూ వస్తాలే" అన్నాను. కూడలి వరకూ ప్రసాద్‌ను దిగవిడిచి అక్కడే ఉన్న అణా కాఫీ హోటల్లో భోంచేసి వద్దామని బయల్దేరాను. నౌకరు ఎదురు వచ్చాడు.

"కారియర్ తేనా సార్" అడిగాడు వద్దని, తాళం వేసి నడిచాను. పది గంటలకి తిరిగొచ్చాను. గదికి తాళం తీసి, బట్టలు మార్చుకుని లుంగీని

ధరించాను. అవసరపడి బాత్రూమ్ దగ్గరగా వెళ్ళాను వేసి ఉన్న తలుపును నెట్టాను. ముందుకు పోలేదది! బలమంతా ఉపయోగించినా లాభం లేకపోయింది లోపల గడియ పెట్టినట్టున్నారు. నీళ్ళ చప్పుడు వినవచ్చింది తలుపుకి చెవొగ్గి వినసాగాను. ఎవరో స్నానం చేస్తున్నట్టున్నారు.

"ఎవరండీ లోపల" గట్టిగా కేకేశాను. క్షణం తర్వాత తలుపు తెరుచుకుంది నన్నెవరో వొరుసుకు వెళ్ళిన స్పర్శ కలిగింది. చూస్తే ఎవరూ లేరు.

బాత్‌రూం మాత్రం అత్తరు వాసనలతో గుబాళిస్తోంది ఎవరో స్నానం చేసిన గుర్తులు స్పష్టంగా కన్పించాయి సబ్బు నురుగు సన్నని పాయకట్టి నిలిచి ఉంది బకెట్టులో నీళ్ళు అడుగంటి ఉన్నాయి. ఆలోచించాలోచించి తల బద్దలు కొట్టుకున్నాను అంతు చిక్కలేదేదీ? ఉన్న నీళ్ళతో నే ముఖం కడుక్కొని వచ్చి కుర్చీలో కూర్చున్నాను టేప్ రికార్డర్‌లో చిట్టిబాబు వీణను వింటూ కళ్ళు మూసుకున్నాను నిద్ర ముంచుకొస్తోంది. రికార్డర్ని ఆఫ్ చేసి తలుపులు వేసి, అప్రయత్నంగా గోడమీది చిత్ర పటాన్ని చూశాను. మట్టి కొట్టుకుపోయున్న చిత్రం, ఇప్పుడు మిలమిలా మెరుస్తూ కన్పించింది.

బూజు లేదు శుభ్రంగా సరికొత్తగా అగుపించింది. అందమయిన యువతి, మరింత అందంగా కాంతులీనుతోంది. మెదడంతా మొద్దుబారు తున్నట్టుంటే, వెళ్ళి మంచమ్మీద బోర్లా పడ్డాను మెలకువ వచ్చేసరికి తెల్లగా తెల్లారింది.

గదిని ఊడ్చేందుకు నౌకరు వచ్చినప్పుడు అడిగాను

"ఈ మేడకట్టి ఎన్నేళ్ళవుతుందంటావు"

"యాభై, అరవైయ్యేళ్ళవుతుంది బాబూ" సమాధాన మిచ్చాడు.

"పూర్వం ఈ గదిలో ఎవరుండేవారు"

"నాయుడుగారుండేవాడు! ఆయన పడక గదిది" అన్నాడు

"నాయుడుగారు చనిపోయి ఎన్నేళ్ళయింది"

కన్నీటి శిథిలాలు

"యాభై ఏళ్ళపైనయింది ఆయనుంటే ఈ మేడ నిలా అద్దెల కిచ్చేవాడు కాదు" అన్నాడు నౌకరు

రాత్రి సంఘటనల ననుసరించి నౌకరునలా ప్రశ్నించడం జరిగింది. మూఢ నమ్మకాలు, ఆలోచనలూ లేవు గాని, ఎందుకో వాటిని కొట్టి పారేయాలనిపించడం లేదు గదిలో ఏదో గందరగోళం జరుగుతోందని మనసు పదే పదే చెబుతోంది. భయపడడం మాటలా ఉంచితే, అనేక భ్రమలకు గురికానున్నాననిపించింది.

తర్వాత ఆఫీసు పనిలో పడి అంతా మరచి పోయాను చీకటి పడింది. గదికి చేరి, మంచమ్మీద వెల్లకిలా పడి, విశ్రాంతి తీసుకుందామనుకున్నానో లేదో క్షేమంగా చేరినట్టు నాన్నగారికి, మిత్ర బృందానికీ ఉత్తరాలు రాయలేదని గుర్తొచ్చింది బద్ధకించడం మంచిది కాదనుకున్నాను తల దిమ్ముగా ఉంటే ముఖ ప్రక్షాళన చేసొచ్చి, పనికి ఉపక్రమిద్దామని బాత్‌రూంలోనికి నడిచాను. ఇంతలో టైప్ చేస్తోన్న ధ్వని విన వచ్చింది. గబగబా గదిలోనికి వచ్చి చూశాను. టైప్ మిషన్‌పై పేపర్ ఫీడ్ చేసి ఉంది. పేపర్‌పై 'ఐ లవ్ యు' అని టైప్ చేసి ఉంది పరుగున బాల్కనీలోనికి వచ్చి చూశాను. ఎవరూ కన్పించలేదు. అంతుచిక్కక ఆలోచనలు చేశాను. ఈ దోబూచులాట ఎవరు సాగిస్తున్నారు? నన్నెవరు ప్రేమిస్తున్నారు? అన్న మీమాంసలో పడ్డాను. ఆకలవుతోంటే హోటల్‌కి బయల్దేరాను తిరిగొచ్చి టేప్ రికార్డర్‌లో చిట్టిబాబు వీణను వింటూ నిద్రిద్దామనుకుని ఆన్ చేసేసరికి అందునుంచి వీణలాంటి సన్నని గొంతు విన వచ్చింది.

"నిన్ను నేను ప్రేమిస్తున్నాను! నిన్ను నేను ప్రేమిస్తున్నాను"

పదే పదే అదే మాట కేసెట్‌ను ఎటు తిప్పినా, ఏ మూల నుండి ఆన్ చేసినా ఒకటే మాట! చిట్టిబాబు వీణంతా చిత్రమయిన గొంతులా ఎలా మారిందన్నది అర్థం కాలేదు. పాటలా ప్రతిధ్వని స్తోందా మాట! రాగరంజితంగా ఉంది. ఆశల్ని కలిగిస్తోంది. అనుభూతుల్ని పంచుకోమని ప్రోత్సహిస్తోంది.

గోడమీది చిత్ర పటం వైపు చూశాను. ఎందుకో అందులోని యువతిని స్పృశించాలనిపించింది. వెళ్ళి, ముందుగా ఆమె శిరోజాలను చేతితో తాకాను పట్టుకుచ్చులా తగిలింది. బుగ్గల్ని నిమిరాను. మెత్తమెత్తగా తగిలాయి. పెదవులమీద చూపుడు వేలుంచి, కింది పెదవిని నొక్కాను. పలువరుస కన్పించింది. షాక్ తిన్నాను. చేతిని వెనక్కి లాక్కొని, తీక్షణంగా చూశాను చిత్రపటం మునుపటిలానే కానవచ్చింది ధైర్యం చేసి, మోకాలిపై ఒకదానిపై ఒకటిగా ఉన్న యువతి చేతుల్ని నిమిరి, రెండు చేతుల్లోనూ పట్టి లేపి, ముందుకు లాగాను. కూర్చున్న స్థానం నుంచి లేచి నిల్చుని, ఫ్రేములోంచి నడచి వచ్చిందా యువతి చేష్టలుడిగాను. పెద్దగా కేక లేద్దామనిపించింది గొంతు పెగల్లేదు. నిలువునా వణికి పోయాను నాకు నేనుగా ధైర్యం చెప్పుకునేందుకు కొంత సమయం పట్టింది. తర్వాత గుండె నిబ్బరంతో-

"ఎవరు నువ్వు" అని ప్రశ్నించాను

"సారికని" అందామె భయం భయంగా చూడసాగింది ఆమె భయపడడాన్ని గమనించి, నేను ధైర్యాన్ని పుంజుకున్నాను.

"కూర్చో" అన్నాను కుర్చీలో ముడుచు క్కూర్చుందామె విలపించ సాగింది.

"ఎందు కేడుస్తున్నావు" అడిగాను. వెంటనే జవాబు చెప్పలేదు. రెట్టించి అడిగేసరికి, పెద్దగా రోదించింది. అనునయించ జూశాను. దగ్గరగా నడిచి, ఆమె తల నిమిరాను. నా చేతుల్ని అంది పుచ్చుకుని, వాటిలో తన ముఖాన్నుంచి మరింతగా విలపించింది

"ఏడవకు! నీ బాధేమిటో చెప్పు? గుండె బరువు దించుకో" అన్నాను. ఆశగా చూసింది నన్ను. ఆప్యాయంగా నా చేతుల్ని నొక్కి వదిలింది

"నాయుడుగారి తోటమాలి కూతుర్ని నేను. అమ్మ లేదు. నాన్నే, అమ్మగా నన్ను పెంచుకొచ్చాడు. పువ్వుల మధ్య సీతాకోకలా, మేడమీది పావురాయిలా సరదాగా, చలాకీగా తిరిగే రోజుల్లో నాయుడుగారి పడక గదిని అలంకరించేందుకు ఆయన స్నేహితుడు జేమ్స్, బ్రిటన్ నుంచి వచ్చాడు. జేమ్స్ మంచి చిత్రకారుడు. పైప్‌ను పీలుస్తూ, ఇరవై నాలు గ్గంటలూ ఏవేవో బొమ్మలు చిత్రిస్తూ కన్పించే వాడు అర్ధ నగ్నంగా, అందమైన బొమ్మను పడకగదిలో ఏర్పాటు చేయాల్సిందిగా నాయుడు గారి ఆజ్ఞ!

జేమ్స్ ఎన్ని బొమ్మలు గీసినా, ఏ ఒక్కటీ నాయుడుగారికి నచ్చలేదు. ఊహా చిత్రాల్లో జీవం తొణికిసలాడదని ఆయన నమ్మకం! జేమ్స్ చిత్రాలన్నిటినీ కొట్టి పారేశారు. లాభం లేదనుకుని,



జేమ్సు మోడల్‌గా అందమయిన అమ్మాయిని ఎన్నిక చేయదలిచాడు. ఆ విషయాన్ని నాయుడుగారికి చెప్పాడు ఫలితంగా రాజమండ్రి నుంచి, పెద్దాపురం నుంచి, విజయనగరం నుంచి ఎందరెందరో వేశ్యల్ని రప్పించి, చూశారు. ఏ ఒక్కరూ నాయుడుగారికి నచ్చలేదు వృత్తి రీత్యా చూపుల్లో వెకిలితనానికి అలవాటయిన ఆ స్త్రీల కళ్ళల్లో స్వచ్ఛత లేదని తిప్పి పంపేశారు తోటలో పుట్టి పెరిగినా, నేనెన్నడూ నాయుడుగారి ఎదుట పడలేదు. అలానే జేమ్సు చూపులకి కూడా అందక, తిరిగేదాన్ని! ఒకానొక రోజు విధి వక్రించింది. నేను ఆ ఇద్దరి కళ్ళకీ కన్పించాల్సి వచ్చింది అంతే! జేమ్సు కళ్ళల్లో ఉత్సాహాన్ని గమనించాను నాయుడుగారి కళ్ళలో మెరుపును చూశాను భయపడ్డదంతా అయింది. ఆ రాత్రి నాన్నను నాయుడుగారు పిలిచి, జేమ్సు గీయనున్న చిత్రానికి నన్ను మోడల్‌గా ఎన్నిక చేసినట్టు చెప్పారు కాదనరాదని నాన్నని బెదిరించారు. ఎదురు తిరిగితే పుట్టగతులుండవన్నారు. తప్పని సరయింది కన్నీళ్ళతో. నాన్న అంగీకరించాల్సి వచ్చింది నాకా విషయాన్ని చెప్పలేకే ఎంతగానో దుఃఖించారు నాన్న. చివరికి చెప్పి, తను తండ్రిని కాదన్నాడు తార్పుడుగాణ్ణన్నాడు క్షమించమని వేడుకున్నాడు

నన్ను మోడల్‌గా పెట్టుకుని జేమ్సు నా చిత్రం గీయడం మొదలు పెట్టిన క్షణం నాన్న ఉరిపోసుకుని మరణించాడు కళ్ళ ముందు నాన్న దహనక్రియలు జరుగుతున్నా కదలగూడదని నిర్దేశించడంతో నిర్బంధించడంతో గుండెల్లోనే రోదనంతా అణచుకుని దు ఖాన్ని ఉగ్గబట్టుకుని ఉక్కబొమ్మయ్యాను ఏకాగ్రత చెదరరాదన్న కారణంగా జేమ్సు అహోరాత్రులూ బొమ్మను గీస్తూ భంగిమను ఏమాత్రం మార్చినా బొమ్మ అభాసు పాలవుతుందని సూచిస్తూ నన్ను కట్టడి చేశాడు దాహంతో నోరెండిపోతున్నా నీరును తాగనీయలేదు ఆకలి వేసినా అన్నాన్ని ముట్టనివ్వలేదు గాలినే భోంచేస్తూ గడపాల్సి వచ్చింది అంతులేని ఆవేదన ఒక ప్రక్క! ఆకలి మరో ప్రక్క! వీటితో వారం రోజులు నెట్టుకొచ్చి నెట్టుకొచ్చి చివరికి శ్వాసను బిగబట్టు కున్నాను చనిపోయాను నాటికి బొమ్మ పూర్తయింది జేమ్సు ఆనందానికి నాయుడుగారి సంతోషానికీ అవధులు లేకపోయాయి ఉప్పొంగి పోయారిద్దరూ ఆత్మగా అక్కడికక్కడే సంచరిస్తోన్న నేను, ఈ మేడను ఆ తోటనూ విడవలేక చిత్రపటాన్ని నీడగా చేసుకున్నాను పటానికి ప్రాణమయ్యాను సూర్యకాంతికి భయం భయంగా బతుకుతూ వెన్నెల కిరణానికి, నక్షత్రకాంతికీ జీవాన్ని పుంజుకుంటూ జీవిస్తూ వస్తున్నాను ' అన్నది సారిక ఊపిరి పీల్చుకుంది ఏకధారగా ఏడ్చేడ్చి అలసిపోయింది నా చేత ఆసరాగా తలనాన్చి శ్వాస తీసుకోసాగింది

సారిక కథ విన్న తర్వాత నాయుడుగారి దౌష్ట్యం మీద వారి జమిందారీ దర్పం మీదా ఏహ్యం కోపమూ నాకు పుట్టుకొచ్చాయి తిరుగాడే తూనీగను పట్టి చిద్రుపలు చేసినంత సులువుగా ఓ మానవ జీవనాన్ని ఓ యవ్వనాన్ని మలిచేయడం అమానుషత్వం అన్పించింది ఆగ్రహం పెల్లు బుకింది నాయుణ్ణి ఉద్దేశించి 'ఛుత్' అన్నాను సారికను గుండెలకదుముకున్నాను ఆమె కన్నీళ్ళను కొనగోట తుడిచి సానుభూతి చూపాను ఐ లవ్‌యూ అన్నాను ఆ రాత్రంతా కూర్చుని కబుర్లాడుకున్నాం! తన బాల్యాన్నంతా చెప్పు కొచ్చింది సారిక చిన్ననాటి చిలిపి చేష్టలను అద్భుతాలనిపించే సాధారణ విషయాలను చెప్పి, చెప్పి నవ్వించింది పిల్లిని చూసి భయపడేదట తను! చీకటిని చూసి చింతితు రాలయ్యేదట! సన్నజాజి గుబురులో దెయ్యమున్న దని ఎవరో చెబితే పగలు కూడా ఆ పూల మొక్క కడకు వెళ్ళేది కాదట! అటువంటిది, తానిప్పుడు ప్రేతాత్మనని, ప్రజలు భయపడే శూన్యాన్నని చెప్పుకుని బాధపడింది తొలి కోడి కూసింది తెల తెలవారనుంది సూర్యకాంతి ప్రసరించిందో లేదో అదృశ్యమయిపోయింది సారిక చిత్రపటంలో చిత్రంగా ఇమిడిపోయింది

గదిలో నేను ఒంటరిని కాదని తెలిసింది మదిలో కూడా ఏకాకిని కాదని తెలుసుకున్నాను తెల్లారితే చీకాకుపడుతూ చీకటిపడితే సంతసిస్తూ, సారికతో సంభాషిస్తూ బతుకును అలంకరించుకోసాగాను ఓసారి, సారికను చుంబించాలనిపించింది ఆమె పెదవులను నా పెదవులతో అందుకోజూశాను దూరంగా జరిగింది సారిక వద్దని వారించింది

'నేను ప్రేతాత్మను! నన్ను ముద్దిడాలని చూసినా అనుభవించాలని చూసినా కోరి కోరి నువ్వు మరణాన్ని కొనితెచ్చుకున్నట్టు! రోజు రోజుకీ క్షీణించి చనిపోతావు అన్నది

స్నేహం తప్ప మనిద్దరి మధ్యా శారీరక సంబంధాలుండకూడదు అన్నది నా ఆవేశా న్నణచివేసి నా ఆశలను అణగార్చింది

నిండుగా నూరేళ్ళు బతుకు! కావాలని కనుమరుగవకు అని వేడుకుంది

రోజులు గడుస్తున్నకొలదీ సారికను కాదని మనలేననిపించింది ఆమెను స్వంతం చేసుకోక జీవించలేననిపించింది ఆ విషయాన్ని సారికకి తెలియజేసేసరికి, ఆందోళనగా చూసింది నావైపు

నేను ఆత్మహత్య చేసుకుంటాను! నీ తోడుగా వచ్చేస్తాను! వెన్నెల్లో కలసి తిరుగుదాం! వేకువలో కలసి మరణిద్దాం ' అన్నాను తన చేతి వేళ్ళతో నా నోటిని సున్నితంగా మూసివేసింది సారిక చెమర్చిన కళ్ళతో నన్ను ఎగాదిగా చూసింది ఉద్రేకంగా నా తలని తన గుండెలకదుముకుని- '

చాలయ్యా! నా జీవితానికిది చాలు! రేపు వేకువలో కరిగిపోతాను ' అన్నది సారిక నా ప్రయత్నాన్ని, నిర్ణయాన్నీ నిరోధించే విధానంలో నాకు నచ్చజెప్ప జూసింది జీవిత మధురిమలను గూర్చి వివరించజూసింది అయినా నేను మొండిగా పట్టుబడితే నీ ఇష్టం అంది మౌనం వహించింది

మర్నాటి రాత్రికి పెళ్ళికొడుకుని కాదలచాన్నేను! సంప్రదాయబద్ధంగా సారికను వివాహమాడ దలచాను!

మాంగల్యాన్ని-కొని కుంకుమతో వెన్నెల కిరణం కోసంవేచి చూశాను వెన్నెల కిరణం విచ్చుకుంది సారిక సాక్షాత్కరించింది స్నానం చేసి రమ్మన్నాను స్నానించి, వచ్చి ఎదురుగా నిలిచింది నుదుట

పత్రికల మీద షబ్నా ఆగ్రహం!

సహజంగా నటీ నటులు సినిమాల్లో ఛాన్సులు రాకపోతే సంఘ సేవ అంటూ ఊరి మీద పడుతుంటారని ప్రతీతి. అమీర్ ఖాన్, సోనువాలియా, సంగీత బిజ్‌లానీలు ఈ కోవలోకే వస్తారట. ఇటీవల జితేంద్ర యింట్లో ఏర్పాటైన సమావేశంలో దిలీప్‌కుమార్, డింపుల్, వినోద్‌ఖన్నాలతోపాటు షబ్నా అజ్మీ కూడా పాల్గొన్నది. ఈ సమావేశంలో షబ్నా పత్రికల వారిపై విరుచుకుపడిందట.

రాజకీయాలలో నటీనటుల ప్రవేశంపై వారు అడిగిన ప్రశ్నలకు భారతీయ బాలల చలన చిత్రోత్సవ సొసైటీకి చైర్‌పర్సన్‌గా యిటీవల ఎన్నికైన షబ్నా బదులిస్తూ ఏదో మంచి చెయ్యాలనే తాపత్రయంతో మేము ముందుకు వస్తాం. కాని మమ్మల్ని దుయ్యబట్టాలని మీరు చూస్తుంటారు అని కోపగించుకుందట.

హాస్య నటుడి ఆహ్వాన పత్రం

ME and my OWN family
invite you and your family
to bless the wedding of

MASOOM ALI (Made in India)
(Grand son of Late Mumtaz Ali -4th son of alive Mahmood Ali)

with

DEBBY alias MUMTAZ (Made in U.S.A)
(Daughter of Mr & Mrs Robert Lee Sr)

on 20th January 1990
At ALI ESTATE
YELAHANKA—BANGALORE (North)
Get together & dinner
between 5 P M & 9 P M

With Best Compliments from
none of my Relatives
Except
my Horses & Dogs

With Love and Regards
Mahmood

హిందీ హాస్యనటుడు మెహమూద్ తన కొడుకు మసూమ్ ఆలీకి అమెరికా అమ్మాయితో పెళ్ళి చేశాడు. ఈ పెళ్ళికి సంబంధించిన ఆహ్వాన పత్రం మెహమూద్ సహజ హాస్య రసానికి ఏమాత్రం తీసిపోకుండా వుంధట. ఆ ఆహ్వాన పత్రం మీద తన కుటుంబంలోని వ్యక్తులందరి కారికేచర్లు వున్నాయట. మనం మామూలుగా శుభలేఖ చివరన బంధుమిత్రుల అభినందనలతో అని వేస్తాముకాని మెహమూద్ మాత్రం నా గుర్రం, కుక్క అభినందనలతో అని వేయించాడట తన హాస్యధోరణిని రుజువు చేసేలా!

కన్నీటి శిథిలాలు

కుంకుమ దిద్ది, మాంగల్యధారణ గావించాను నరనారాయణుల ఆశీస్సులు లభించకున్నా సారిక, నేనూ ఆలుమగలమయ్యాం!

బాల్కనీలో, వెన్నెల్లో సారికతో మమేకమవుతోన్న వేళ, తలుపు చప్పుడయింది సారిక భయం భయంగా పటంలో చిత్తరువై నిలిచింది. విసుక్కుని వెళ్ళి, తలుపు తెరిచాన్నేను ప్రసాద్ వచ్చాడు

"ఏంటి గురూ! అప్పుడే నిద్రా" అడిగాడు. నా వాలకాన్ని నఖశిఖ పర్యంతం పరీక్షించి "ఏంటలా ఉన్నావు" అని ప్రశ్నించాడు జవాబుగా ఏమీ లేదన్నట్టు పెదవులు చిట్లించాను గదిలోనికి నడిచాడు వాడు చిత్రపటాన్ని తేరిపార చూసి ఖంగుతిన్నాడు

"బొమ్మ మెళ్లో మంగళసూత్రాలెక్కడివి" అని అడిగాడు ఆశ్చర్యపోయాడు

"మెడ నిండుగా ఉంటుందని చిత్రించావా? చిత్రింపజేశావా" అని ప్రశ్నించాడు చేత్తో వాటిని తడిమి, సారిక మెడను నిమిరాడు. అంతే! ప్రసాద్ చెంప 'చెళ్'మంది దెబ్బకి 'అబ్బా' అన్నాడు ప్రసాద్ చెంపను నిమురుకుంటూ "కొట్టావా" అనడిగాడు నన్ను సమాధానమేమీ పాలుపోలేదు నిశ్శబ్దంగా నిలిచాను. గదంతటినీ పరిశీలనగా చూడసాగాడు ప్రసాద్ ఏమనుకున్నాడేమో! మరోసారి సారిక మాంగల్యం మీద చేతి నుంచే ప్రయత్నం చేశాడు మళ్ళీ వాడి చెంప 'చెళ్'మంధి బెంబేలెత్తిపోయాడు గది బయటకు పరుగెత్తుకెళ్ళాడు. నన్ను పిలిచి-

"దెయ్యాల మేడిది గురూ! పారిపోదాం పద" అన్నాడు.

"నువ్వెళ్ళు! నేను రాను" అన్నాను.

"చస్తావురా" హెచ్చరించాడు. నవ్వాన్నేను.

"నీ కర్మ" అని వడివడిగా వెళ్ళిపోయాడు ప్రసాద్. తలుపులు వేసొచ్చి, నేను, సారికా పగలబడి నవ్వుకున్నాం.

"పాపం" అన్నాను.

"లేకుంటే నా మాంగల్యం మీద చేయి వేస్తాడా" అన్నది సారిక మాంగల్యాన్ని కళ్ళ కద్దుకుంది. మురిసిపోయింది. సారికను అలా గమనిస్తూ, నేనో గొప్ప సాహసాన్ని, సహాయాన్నీ చేసినట్టు అనుభూతి చెందాను చేతులు జాపి, ఆహ్వానించాను. నా ఆవాహనను అందుకుంది సారిక

చల్ల చల్లని వెన్నెల్లో, వెచ్చ వెచ్చగా వేగిపోయాం! కాలం తెలిసి రాలేదు. కోడి కూత వినరాలేదు. సారికను బిగి కౌగిట బంధించి, నిద్రలోనికి జారుకున్నాన్నేను.

మెలకువ వచ్చి చూసేసరికి తెల్లగా తెల్లారిపోయింది. బద్ధకంగా వళ్ళు విరుచుకున్నాను. కాస్తంత నీరసంగా, నలతగా ఉన్నట్టనిపించినా, గడచిన రాత్రిని తలచుకుని బలాన్ని తెచ్చుకున్నాను. గదిలోనికి వచ్చి, గోడ మీది చిత్రపటాన్ని చూసి గగ్గోలెత్తిపోయాను. ఫ్రేములో బొమ్మలేదు తెల్లగా కాన్వాసు కన్పిస్తున్నదంతే!సారిక ఏమయినట్టు? ఆదుర్దా చెందాను. నేల మీదికి దృష్టి సారించాను. ఫ్రేము క్రింద పెచ్చులు పెచ్చులుగా, పొరలు పొరలుగా చిత్రమంతా రాలిపడి, గుట్టగా ఉంది. అందులో మాంగల్యం మెరుస్తూ కన్పించింది. అంటే!? సారిక సూర్యకాంతికి కరిగిపోయిందా? అన్పించింది. వేకువ కేకకి కూడా నా కౌగిలి నుండి విడివడలేదా?మృత్యువును కోరుకుందా? నా కోసం తనువునే త్యజించిందా? త్యాగించిందా అన్పించి, విలపించాను, మోకాళ్ళపై కూర్చుని, నుగ్గు నుగ్గయిన చిత్తరువును, మాంగల్యాన్నీ చేతుల్లోనికి తీసుకున్నాను గుండెకదుముకుని రోదించాను ఆలో చనలుడిగిపోతోంటే, చిగురంత ఆశగా సారికను ప్రసాద్ ఫోటో తీసిన విషయం గుర్తుకు వచ్చి, పరుగు పరుగున వాడింటికి వెళ్ళాను. ఫోటో ఉంటే చాలు! సారికనలా చూసుకుంటూ జీవితాంతం గడిపేయగలననిపించింది.

ఫిల్మను డెవలప్ చేస్తున్నట్టున్నాడు. ప్రసాద్ డార్క్ రూమ్‌లో ఉన్నాడు. ఆత్రంగా తలుపు తట్టి, పిలిచాను వాణ్ణి. తలుపు తెరుచుకుంది. ఎక్స్పోజ్ ఫిల్మను చేత్తో పట్టుకుని, విచారంగా కన్పించాడు ప్రసాద్. నేను మాట్లాడనుంటుండగా, నన్ను వారించి, వాడే అన్నాడు-

"ఆ మధ్య నీ గదిలోని బొమ్మను ఎక్స్పోజ్ చేశాను చూడూ, దాన్ని డెవలప్ చేసేసరికి, ఏమీ లేకుండా పోయింది. సరిగ్గాఎక్స్పోజ్ కాలేదో ఏమో మరి"

వాడి చేతిలోని ఫిల్మను తీసుకుని ఆత్రంగా చూశాను. అంతా నల్లగా ఉంది. 'గొల్లు'మన్నాను. నా పరిస్థితి అర్థంగాక, నన్ను ఓదార్చేందుకు సిద్ధమయ్యాడు ప్రసాద్. నా భుజాల చుట్టూ చేతులుంచాడు.

నేను నిండుగా నూరేళ్ళు బతికేందుకు సారిక బూడిదయింది. అంతులేని ఆవేదనని నాకు మిగిల్చి, అందని లోకాలకి తాను ఎగిరిపోయింది. ఎక్కడని అన్వేషించను? ఎవరికి నా మొర విన్పించను? సారికా! నా సారికా!!